ప్రియమైన సోదరుడా/ సోదరి మీరు ఏ పరిస్థితులలో (కష్టములో, అనారోగ్యములో, అప్పుల బాధలో) ఉన్నను దేవుడు నిన్ను ప్రేమించుచున్నాడని మరియు నీ పట్ల ప్రణాళిక కలిగియున్నాడని నీవు ఎరుగవలెను. దేవుడే ఈరోజు వరకు నిన్ను కాపాడుచున్నాడు.

మీరు ఇంతకు ముందే యేసు రక్తము ద్వార కడుగబడి మీ పాపములకు ప్రాయచిత్తము పొంది ఉంటే అందును బట్టి మీతో నేను సంతోషించుచున్నాను. ఒకవేళ మీరు యేసుని రక్షకునిగా అంగీకరించని ఎడల దయచేసి కొద్ది సమయము తీసికొని ఈ కర పత్రికను చదివిన ఎడల మీ జీవితము యొక్క ఉద్దేశ్యము మీకు తెలియును. బైబిలు కీర్తనలు 90:5-6 ప్రొద్దున అది మొలచి చిగురించును, సాయంకాలమున అది కోయబడి వాడబారును, కీర్తనలు 90:12. మాకు జ్ఞాన హృదయము కలుగునట్లుగా చేయుము, మా దినములు లెక్కించుటకు మాకు నేర్పుము.

ఈ లోకములో అన్ని ఆనందముల కంటే గొప్ప ఆనందము యేసుని రక్షకునిగా అంగీకరించుట, ఈ లోకములో అన్నిటికంటే విచారకరమైనది యేసుని ఎరుగ ఉండుట - మత్తయి 16:26. ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకొంటే అతనికి ఏమి ప్రయోజనము? ఒక మనుష్యుడు తన ప్రాణమునకు ప్రతిగా ఏమి ఇయ్యగలడు?

యేసు ప్రభువారు సిలువ మీద ఎవరి పాపముల కొరకు మరణించాడో తెలుసుకోవడము చాలా ప్రాముఖ్యమైనది. బైబిలు ఈ విధముగా చెపుచున్నది. దేవుడు తన ప్రేమను మనమీద వెల్లడి పర్చుటకును యేసును మరణమునకు అప్పగించెను. దేవునితో మనము కలసి జీవించటానికి క్రీస్తు తన ప్రాణమును త్యాగము చేసెను. యోహాను 3:16 దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టివానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. “ఇదే దేవుని ప్రేమ”.

రక్షణ ఉచిత బహుమానము, దానిని మనము సంపాదించలేము మరియు దానిని పొందుటకు అర్హులము కాము. ఈ విషయము మనకు బైబిలు చదువుట ద్వార అర్థము చేసుకొనుట ద్వార మనిషి పాపియని, తనంతట తానుగా రక్షణ పొందలేడు అని తెలియును. యెహెజ్కేలు : 18:20 పాపము చేయువాడే మరణము నొందును, రోమా 6:23 ఏలయనగా పాపము వలన వచ్చు జీతము మరణము అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసు నందు నిత్య జీవము. అయితే దేవుడు తన కృప ద్వార తన కుమారుడైన యేసుని లోకములోనికి పంపెను. యేసు మన పాపముల కొరకు చనిపోయి, తన రక్తము ద్వార మన కొరకు పరలోకములో స్థలమును కొన్నాడు. దానిని ఆయన మనకు ఉచితముగా ఇచ్చు చున్నాడు. ఎపెస్సి 2:-9 మీరు విశ్వాసము ద్వార కృపచేతనే రక్షింపబడియున్నారు. ఇది మీ వలన కలిగినది కాదు దేవుని వరమే. అది క్రియలవలన కలిగినది కాదు. గనుక ఎవరును అతిశయపడవీలులేదు.

ఈ ఉచిత బహుమానము మనము ఏలాగు పొందగలము? ఈ బహుమానమును పాపములను ఒప్పుకొనుట ద్వార, యేసుని మన హృదయములోనికి ఆహ్వానించుట ద్వార, పాపముల నుండి రక్షణ పొందుటకు యేసు మీద ఆధారపడుట వలన మాత్రమే పొందగలము - ప్రకటన 3:20. ఇదిగో నేను తలుపు నొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపు తీసిన యెడల, నేను అతని యొద్దకు వచ్చి అతనితో నేనును, నాతోకూడ అతడును భోజనము చేయుదుము.

నీవు ప్రేమగల దేవుని యెదుట పాపము చేసానని గ్రహించుకున్న యెడల ఉచిత బహుమానమైన నిత్య జీవము పొందుకోవాలని ఆశ ఉన్న యెడల దయచేసి ఈ క్రింది ప్రార్థన చేయవలసినదిగా కోరుచున్నాను.

ప్రియమైన ప్రభువా! నేను పాపిని, తీర్పునకు అర్హుడను, నా పాపములకు, నా శిక్షకు బదులుగా యేసు ప్రభువారు చనిపోయాడని ఎరిగియున్నాను. ఇపుడు నేను నా యొక్క విశ్వాసమును యేసు క్రీస్తుపై ఉంచి ఆయనను రక్షకునిగా అంగీకరించుచున్నాను. నీ వాక్య అధికారమును బట్టి ఇపుడు నేను పశ్చాత్తాపపడి మరియు యేసు ఇచ్చు ఉచిత క్షమాపణ మరియు నిత్య జీవము కోరుచున్నాను. ప్రభువా నన్ను రక్షించి నందుకు వందనాలు.

యేసును రక్షించుమని మీరు ప్రార్థించిన యెడల దయచేసి ఈ క్రింది వివరములు పూర్తిచేసి పైన ఉన్న చిరునామాకు పంపండి.

కల్వరి ప్రేమతో

నేను పాపపు ఒప్పుకోలు ప్రార్థన చేసి యేసుని రక్షకునిగా అంగీకరించాను.

దేవునికి దూరమైన నేను ఇపుడు మరల ఆయనకు సమర్పించు కున్నాము.

---

పేరు : ..........................................................................

చిరునామా : ..........................................................................

..........................................................................

..........................................................................

సెల్ : ....................................................................